క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే ఆనం పర్యటన

రాపూరు: రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పాల్గొననున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

వెంకటగిరి: పట్టణంలోని పాలకేంద్రం వద్ద ఉన్న 33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాల పరిధిలో విద్యుత్ సరఫరాకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ డీఈఈ మునిరవిచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

రాపూరు: రాపూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆమోస్‌బాబు తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30లకు సమావేశం జరుగుతుందని, మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

పేదలందరికీ ఉచిత బియ్యం


ఉచిత బియ్యం అందిస్తున్న సురేష్‌రెడ్డి

తడ: రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా రేషన్ బియ్యం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు పీఎంజీకేవై పథకం అమలుకు మంగళవారం గ్రద్దగుంటలో శ్రీకారం చుట్టారు. ప్రతి కార్డుకూ ఉచిత బియ్యం పథకాన్ని డీసీఎంఎస్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ కాటయ్య, పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

చిట్టమూరు: మండలంలోని కోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి మంగళవారం తెలిపారు. చిల్లమూరు గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు, ఈశ్వరవాక గ్రామంలోని (ఓసీ జనరల్) హెల్పర్ పోస్టు, గునపాటిపాళెం దళితవాడలోని హెల్పర్ పోస్టు (ఎస్సీ మహిళ) ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 7వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు


ఓట్లను అభ్యర్థిస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్

కోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చారని వైఎస్సార్‌సీపీ తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసిన శ్యాంప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. కోట బీసీ గురుకుల పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి శ్యాంప్రసాద్‌రెడ్డి నివాళులర్పించారు. జగనన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. మీరు ఆశీర్వదించి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. కోట వైస్ ఎంపీపీ శేషయ్య, రవి పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు నియామకపత్రాలు

రాపూరు: మండలంలో ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ల పోస్టులను ప్రభుత్వం నియమించదని మంగళవారం వారికి నియామక పత్రాలను అందించినట్లు వేపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు సూర్యధర్మేంద్ర తెలిపారు. వేపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశ వర్కర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ వైద్యశాలగా తీర్చిదిద్దాలని సిబ్బందిని ఆయన కోరారు.

కల్తీ ఎరువులు విక్రయిస్తే చర్యలు



గూడూరు రూరల్: రైతులకు కల్తీ ఎరువులు, నకిలీ పురుగుల మందులను విక్రయిస్తే చర్యలు తప్పవని గూడూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బి.గోపీనాయక్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఓ రైతు డిపో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. శాంపిల్ తీసుకుని ల్యాబ్‌కు పంపినట్లు ఏడీ గోపీనాయక్ తెలిపారు. రిజల్ట్ వచ్చే వరకు దుకాణంలో ఉన్న పొటాష్ విక్రయాలను నిలిపివేశారు. మండల వ్యవసాయాధికారి వి.రమేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయ సెస్సు చెల్లించాలి

సూళ్లూరుపేట రూరల్: సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డిని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతు శారద మంగళవారం కలిశారు. గ్రంథాలయ సెస్సు చెల్లించాలని ఆమె కోరారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కె. కుమార్‌రాజా పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం జగన్

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


పక్షవాతం బాధితుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల కోసం అహర్నిశలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ మన్నారు పోలూరు సచివాలయం పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి సంక్షేమ లబ్ధిని అడిగి తెలుసుకుని బుక్‌లెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు. గతంలో చంద్రబాబునాయుడు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను అందిస్తూ అర్హులకు సంక్షేమ పథకాలను పంచుతున్న పాలన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నకు తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పోలూరు పద్మమిల్టన్, చిన్ని సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, పముజుల విజయలక్ష్మి, పొన్నా మునిప్రసాద్, పేర్నాటి లక్ష్మీదేవి, ఉమ్మిటి రమ్య, తుపాకుల సుశీల, పందెల మహేశ్వర్, గునపాటి మునస్వామి, కమిషనర్ ఎస్ నరేంద్రకుమార్, నేతలు జే వేణుయాదవ్, టీ ప్రసాద్, జీ తిరుపాల్, కృపాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలి


కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

- ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో అవ్వ, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది పింఛన్ మొత్తాన్ని పెంచుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఆకాంక్షించారు. చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచుతున్నారని ఈ క్రమంలోనే ఈ ఏడాది అర్హత కలిగిన కొత్త వారికి కూడా పింఛన్ అందించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. టీడీపీ, జనసేన నాయకులు, పింఛన్లను భారీగా తొలగించామని ఆరోపణలు చేస్తూ చంకలు గుద్దుకుంటున్నారని అయితే అది తప్పుడు ప్రచారం అని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఒక్క గూడూరు నియోజకవర్గంలోనే కొత్తగా 1,439 పింఛన్‌లను అందిస్తున్నామని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందించేలా చర్యలు చేపడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని అవ్వ, తాతలు సీఎంను ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, వైస్ ఎంపీపీ చెంగయ్య, ఎంపీడీఓ విష్ణు చిరంజీవి, నేతలు పిచ్చయ్యనాయుడు, వెదనపర్తి మనోజ్‌రెడ్డి, త్రివిక్రమ్ భూపతి, భాస్కర్, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే!

గూడూరు: ఎన్నికల మ్యానిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి, వాటన్నింటినీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఆయన పెంచిన పింఛన్‌లను మంగళవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చని వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నారన్నారు. ఈ క్రమంలో పింఛన్‌ను రూ 2,500 నుంచి రూ. 2,750కు పెంచడం జరిగిందన్నారు.

ప్రజాసంక్షేమానికి పెద్దపీట

కోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు సూచించారు. మంగళవారం గూడలి సచివాలయం పరిధిలోని గూడలి అరుంధతీయవాడ, విద్యానగర్ ప్రకాశం కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం నుంచి కలిగిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడాను ప్రజలు ఒకసారి గమనించాలన్నారు. ప్రజల మనస్సుల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెరగని గూడు కట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్‌బాషా, భాస్కర్‌రెడ్డి, జగదీష్, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ఆలయాల అభివృద్ధి

గూడూరు: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాకే ఆలయాలకు నూతన కమిటీలు ఏర్పాటు, తద్వారా అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని రాజావీధిలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారికి బంగారు కిరీటాన్ని సంప్రోక్షించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బి. శ్రీనివాసులు, నాశిన నాగులు, మురళి, పి.ప్రసాద్, అన్నపూర్ణ, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

పట్టణంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో తిమ్మనపట్నం గ్రామంలోని శ్రీ కోదండరామాంజనేయస్వామి ఆలయ క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఆవిష్కరించారు.

ఉపాధ్యాయురాలికి ఎక్స్‌లెన్స్ అవార్డు


గవర్నర్ తమిళసై చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విజిత

కలువాయి: చవటపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గుడిపాటి విజితకు జ్యోతిరావ్ పూలే ఫౌండేషన్ గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్ చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే ఎక్స్‌లెన్స్ అవార్డు–2023ను మంగళవారం అందజేశారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అవార్డు అందుకున్న విజితను విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీరరాఘవాచారి, కన్వీనర్ తిరువళ్లూరు, రమేష్ ఆచారి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణాచారి అభినందించారు.

ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీడీ జయలక్ష్మి

నాయుడుపేటటౌన్: ప్రభుత్వం మహిళలతో పాటు శిశు సంక్షేమం కోసం ప్రవేశ పెడుతున్న వినూత్న పథకాలను గ్రామాల్లో అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేయాలని తిరుపతి జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. నాయుడుపేట ప్రాజెక్టు కేంద్రంలో మంగళవారం పెళ్లకూరు, ఓజిలి, నాయుడుపేట మండలాలకు చెందిన అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలతో జరిగిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ సంపూర్ణ పోషక పథకం, బాలమృతం ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. సీడీపీఓ జ్యోతి, వైద్యులు ప్రవల్లిక, నిత్యప్రశాంతి, మౌనిక రెడ్డి, ఎస్‌బీసీసీ కిషోర్, అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు సాయిలత, మణెమ్మ, అంకమ్మ పాల్గొన్నారు.

శ్మశానాల ఏర్పాటుకు చర్యలు

డక్కిలి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శ్మశానం ఏర్పాటు చేసేందుకు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు గుర్తించాలని తహసీల్దార్ పద్మావతి తెలిపారు. స్థానిక వైఎస్సార్ కాంత్రి పథకం కార్యాలయంలో మంగళవారం ఎంపీటీసీ సభ్యులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, ఎంపీపీ గోను రాజశేఖర్, ఎంపీడీఓ కరిముల్లా, సీనియర్ అసిస్టెంట్ సుధీర్‌బాబు, వీఆర్వోలు నాగేంద్ర, ఈశ్వర్‌రాజు, గురుమూర్తి పాల్గొన్నారు.

హాకీ క్రీడా సామగ్రి పంపిణీ


క్రీడా సామగ్రిని అందజేస్తున్న సర్పంచ్

గూడూరురూరల్: విందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాకీ క్రీడాభివృద్ధికి సీనియర్ హాకీ క్రీడాకారుడు, పగడాలపల్లి సర్పంచ్ పి.వెంకటేశ్వర్లునాయుడు దాతృత్వంతో రూ.10వేలు వెచ్చించి హాకీ స్టిక్స్, బాల్స్, కోన్స్‌ను అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం. జయరామనాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకటేశ్వర్లునాయుడు క్రీడా సామగ్రిని అందించారు. హాకీ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు టి.స్పర్జన్‌రాజ్, ట్రెజరర్ ఎం.అశోక్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్.కె.నజ్మా, పీడీ కరీముల్లాఖాన్, ఉపాధ్యాయులు సురేష్, జోసెఫ్, రఘురామ్ పాల్గొన్నారు.

నేదురుమల్లి అభిమానుల సంబరాలు


సంబరాల్లో పార్టీ నేతలు, అభిమానులు

సైదాపురం: వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ కావడంతో సైదాపురంలో మంగళవారం రాత్రి మాజీ ఎంపీపీ మన్నారపు రవికుమార్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బస్టాండ్‌లో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతమడుగు ఎంపీటీసీ వెంకటరమణయ్య, ఉపసర్పంచ్ శివకుమార్, సాంబయ్య, పెంచలయ్య, అనిల్, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, మణి పాల్గొన్నారు.

వాకాడు: నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని వెంకటగిరి నియోజవర్గం సమన్వయకర్తగా పార్టీ నియమించడంతో మంగళవారం వాకాడులో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ నేత పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేర్నాటిని ఎమ్మెల్సీగా గెలిపించాలి


ప్రచారం నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డి

చిట్టమూరు: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నేత దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఆరూరు, రాఘవవారిశం, నార్తువరత్తూరు, తాడిమేడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. నేతలు వెంకురెడ్డి, సురేంద్రరెడ్డి, నరేంద్రరెడ్డి, చిల్లమూరు సర్పంచ్ విజయులురెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

- ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బాలాయపల్లిలోని సంఘమిత్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో ఎమ్మెల్యే ఆనం మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో లబ్ధిదారునికి పింఛన్ పొందాలంటే పలు దఫాలుగా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి పలుసార్లు వినతి పత్రం అందజేయాల్సిన పరిస్థితి ఉండేదని కానీ సంవత్సరానికి ఒకసారే పింఛన్ మంజూరయ్యేదని తెలిపారు. కానీ ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాత విధానానికి భిన్నంగా పాలనలో ఏడాదిలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి పింఛన్ మంజూరు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో ఈ ఏడాది 1,368 కొత్త పింఛన్‌లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం కొత్త పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వాన పార్వతి, మండల కన్వీనర్ వెంకటసుబ్బయ్య, జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, దేవికచౌదరి, ఎంపీడీఓ వినీల్, తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ పాల్గొన్నారు.

అవ్వ,తాతల ఆనందమే లక్ష్యం..

సైదాపురం: అవ్వ, తాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యమని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం పేర్కొన్నారు. సైదాపురం పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 252 మందికి వైఎస్సార్ పింఛన్ కానుక మంజూరైందని అన్నారు. మూడేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణాలతో పాటు మౌలిక సదుపాయాలను కూడా కల్పించామన్నారు. పేద సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. రాపూరు ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యదర్శి శంకర్‌రాజు, మండల కన్వీనర్ సీహెచ్ జనార్దన్‌రాజు, ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ , తహసీల్దార్ పి కృష్ణ, ఎంపీపీ పెంచలమ్మ, జెడ్పీటీసీ పోలయ్య, సర్పంచ్ శారదమ్మ, వైస్ ఎంపీపీ భాస్కర్ , సోసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు,యూత్ కన్వీనర్ యోగిరాజు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు శ్రద్ధ


మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ శారద, మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కోట్లాది నిధులు మంజురు చేస్తున్నారని, గ్రంథాలయాలను ఆధునీకరిస్తూ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చర్యలు చేపడుతున్నట్లు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్ పర్సన్ దొంతు శారద అన్నారు.

పట్టణంలోని దర్గా వీధిలో ఉన్న గ్రంథాలయాన్ని మంగళవారం పరిశీలించారు. దొంతు శారద విలేకరులతో మాట్లాడుతూ పట్టణ నడి బొడ్డున శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని దాతలతో కలిసి ఆధునికరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముందుగా మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు చంద్రారెడ్డి, చదలవాడ కుమార్, నేతలు భాస్కర్‌రెడ్డి, లక్ష్మీపతి, సాధుమోహన్, జిల్లా చైర్ పర్సన్, మున్సిపల్ చైర్ పర్సన్‌లకు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. లైబ్రేరియన్ షేక్ అతావుల్లా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక


ఎంపికైన విద్యార్థులు

సూళ్లూరుపేట రూరల్: శ్రీహరికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అండర్ –14 విభాగం త్రోబాల్ పోటీల్లో ఎంపికయ్యారని హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కార్తీక్, పూజిత, మృదుల త్రోబాల్, అదే విధంగా ఖోఖో పోటీల్లో దుర్గయ్య రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

చెన్నైకి వెళ్లి పింఛన్ అందజేత


సుబ్బులమ్మకు పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్

నాయుడుపేటటౌన్: పట్టణ పరిధిలోని గరిడి వీధికి చెందిన పఠాన్ రియాజ్‌ఖాన్ అనారోగ్యంతో చెన్నై వైద్యశాలలో చికిత్స పొంది బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. వలంటీర్ అర్షద్ చెన్నైకు వెళ్లి రియాజ్‌ఖాన్‌కు వృద్ధాప్య పింఛన్ అందజేశారు.

నెల్లూరుకి వెళ్లి పింఛన్ అందజేత..

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): నిండలి సచివాలయం పరిధిలో ఉన్న యల్లంరాజు సుబ్బులమ్మ, కొండూరు వెంకటసుబ్బరాజులు అనారోగ్యానికి గురై నెల్లూరులో ఉంటున్న ఇద్దరికి వలంటీర్ దినకర్‌రాజు మంగళవారం నెల్లూరుకు వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు.

ఆస్పత్రికి వెళ్లి..

గూడూరురూరల్: కందలి సచివాలయం పరిధిలోని చెమిర్తి గ్రామానికి చెందిన బండి బాలకృష్ణయ్య నెల్లూరుని ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో గ్రామ వలంటీర్ పిట్ల చాందిని మంగళవారం నెల్లూరుకు వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి


సావిత్రి బాయి, జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

నాయుడుపేటటౌన్: సావిత్రి బాయి పూలేకు నేతలు నివాళులర్పించారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా పలు సంఘాల నాయకులు మంగళవారం నివాళులు అర్పించారు. స్థానిక బీఎస్పీ, బీసీ సంక్షేమ సంఘ నేతలు వేర్వేరుగా పట్టణంలోని పాత బస్టాండు వద్ద సావిత్రి బాయి, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నియోజవర్గ అధ్యక్షుడు మస్తాన్, షేక్ షరీఫ్, బాలాజి, శివ బీఎస్పీ నేతలు మోహన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాళ్లకు సన్మానం..

సైదాపురం: మర్లపూడి, కలిచేడు, ఊటుకూరు ఉన్నత పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయురాలను ఈసందర్భంగా సన్మానించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హెచ్‌ఎంలు విజయలక్ష్మి, చలపతి పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శం

కోట: మండలంలోని ఉత్తమనెల్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఆవుల సుబ్బయ్య, అంబేడ్కర్ ఆశయసాధన సమితి అధ్యక్షుడు ఆర్వీ రమణయ్య, హెచ్‌ఎం నాగిరెడ్డి పాల్గొన్నారు.

బీసీ గురుకుల పాఠశాలలో..

స్థానిక బీసీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రిన్సిపల్ నారాయణరావు, ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

బుర్లవారిపాళెంలో..

వాకాడు: బుర్లవారిపాళెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. పాఠశాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయురాలు కృష్ణమ్మను సత్కరించారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శం..

చిల్లకూరు: కడివేడు, చింతవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావ్ పూలే, సావిత్రి బాయి పూలే చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం రిటైర్డ్ అయిన సరళ సుహాసిని, విమలమ్మను సత్కరించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి తరగతి నుంచి ఇద్దరి చొప్పున ఎంపిక చేసి వారికి బహుమతులు అందించారు. గూడూరు నియోజవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఎల్‌టీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, గూడూరు పట్టణ అధ్యక్షుడు మునేంద్ర, హెచ్‌ఎం సురేష్ పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు ముందుండాలి

గూడూరు: సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ శ్రీకంఠి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. వెడిచర్ల గ్రామం నుంచి టీటీడీ శ్రీవారి ట్రస్ట్ సహకారంతో సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామం నుంచి బ్రహ్మాండ నాయకుని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన బస్సును ఆయన మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ టీటీడీ సహకారంతో గ్రామంలో నూతన ఆలయ నిర్మాణం జరుగుతోందని ఈ సందర్భంగా తెలిపారు.